# అల్లరి

ALLARI



## తేడాలు కనిపెట్టండి

## చెప్పుకోండి

- వాలం ఉంది కానీ కోతిని కాదు. నామం ఉంటుంది కానీ పూజారిని కాదు?
  **- ఉడుత**
- కొప్పు ఉన్నా జుట్టు లేదు. కళ్లు ఉన్నా చూడలేదు?
  **- టెంకాయ**



## పెద్దల మాట



నీ కోసం జీవిస్తే..
నీలోనే నిలిచిపోతావు.
జనం కోసం జీవిస్తే..
జనంలో నిలిచిపోతావు.
**- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్**

**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 7 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**





# దెబ్బకు దెబ్బ

తెలుగు కథ

... ✍ పత్తిపాక మోహన్

**మన చెన్నా్రాలామ లింగం** కతలు ఎర్కనే గదుల్లా! గమ్మతి గమ్మతి.. ఖుషీ ఖుషీగుంటయి. ఇది గూడ గసొంటిదేనుల్ల. ఒకపారి చెన్నా్రాలామలింగమోల్ల పక్కింట్లకు ఒక పొరుగు దేశపామె అచ్చింది. ఆమె కతలు మంచిగ జెప్పుతదంటని పేరువోయింది. ఈ ముచ్చట ఆనోటా ఈనోటా ఇని.. మన చెన్నా్రాలామలింగం సుత ఆమె తానకు వోయిండు. చెన్నా్రాలామలింగం ఇకమతులోడనీ, బమ్మిని తిమ్మి – తిమ్మిని బమ్మి జేసుట్ల ఆయినెను మించినోడు లేడనీ.. పక్కపక్కలోళ్లు ఆమెకు జెప్పిండ్లు. ఈయినెను ఎట్ల నన్న ఆట వట్టియ్యాల్నని అనుకున్నదామె. చెన్నా్రాలామలింగం రాంగనే.. ''ఓ మంచి కత జెప్పవా!?'' అని అడిగిందామె. 'అగో! ఆమె కత జెప్పుతదని నేనత్తె.. ఉల్ట నన్నే కత జెప్పుమంటున్నదేంది?' అనుకున్నడు చెన్నా్రాలామలింగం. ఎంటనే.. కత జెప్పుడు షురూ జేషి.. ''రాముడు సీత అనవాసానికి వోయిండ్లు..'' అంట జెప్పి ఆగిండు. గంటాయె.. రెండు గంటలాయె.. ఒక్కమాట మాట్లాడడు. ఉల్కడు.. పల్కడు. దాంతోని ఆమె యాష్టకచ్చి.. ''ఏమయ్యా! కత జెప్తనంటివి. ఒక్కమాటని ఊకుంటివి. అటెన్క ఏమైంది?'' అంట అడిగింది. దానికి చెన్నా్రాలామలింగం.. ''అంత జెల్దయితదా!? ఆల్లింక అడివిల నడుస్తున్నరే ఉన్నరు. అడివి దాటినంక మిగిల్న కత జెప్త!'' అంట బొర్ర నిమురుకుంట వండుకున్నడు.



## మీకు తెలుసా?



పుట్టిన తర్వాత వచ్చే పాల పళ్లు ఊడిపోవడం.. కొత్తవి రావడం సహజం. అయితే, మనుషులకే కాకుండా, పాలిచ్చే అన్ని జీవులకూ ఇలా ఒక్కసారే జరుగుతుంది. కానీ, ఏనుగులు, కంగారూలకు మాత్రం.. జీవితకాలంలో కనీసం ఆరు సార్లయినా పళ్లు ఊడి మళ్లీ వస్తాయట.

## జతచేయండి



**పై బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి**

## పద్యం - భావం

**చంపదగినయట్టి శత్రువు తన చేత**
**చిక్కెనేని కీడు చేయరాదు**
**పొసగ మేలు చేసి పొమ్మనుటే మేలు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** చంపదగినవాడైనప్పటికీ శత్రువు మన చేతికి చిక్కినప్పుడు.. అతణ్ని చంపకూడదు. ఎలాంటి హానీ చేయకూడదు. ఏదైనా మేలు చేసి మరీ వదిలిపెట్టడమే మంచిది. అదే అతనికి సరైన శిక్ష అవుతుంది.